# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 359 | పేజీలు: 5 | వెల: రూ.4/- | బుధవారం 13 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఐదేళ్ల తర్వాత భారత్ నుంచి చైనాకు విమాన సర్వీసులు

న్యూఢిల్లీ, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)

ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్ - చైనా మధ్య నేరుగా విమాన సర్వీసులు పునఃప్రారంభం కానున్నాయి. వచ్చే నెలలో భారత్ - చైనా మధ్య విమాన సర్వీసులను పునరుద్ధరించే అవకాశం ఉందని బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది. ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి విమానయాన సంస్థలు చైనా సర్వీసులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని భారత ప్రభుత్వం సూచించింది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన సైనిక ఘర్షణలతో భారత్ - చైనా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఆ సమయంలోనే రెండు దేశాల మధ్య నేరుగా నడిపే విమాన సర్వీసులను రద్దు చేశారు.

# రాష్ట్రానికి భారీ వర్ష సూచనతో అప్రమత్తం



### 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
### కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు
### ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు
### అధికారులు, కలెక్టర్లతో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)

తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ..మిగతా 2లో




## ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేం

### బీహార్ ఓటర్ల జాబితా సవరణ
### విచారణచేపట్టిన సుప్రీంకోర్టు
### వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం ..మిగతా 2లో


## భారత్‌పై భారీ టారిఫ్‌లు... రష్యాకు పెద్ద దెబ్బ: డొనాల్డ్ ట్రంప్

- రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై భారీ సుంకాలు విధించామన్న ట్రంప్
- భారత్‌పై ఏకంగా 50 శాతం టారిఫ్ విధించామని వెల్లడి
- ఈ నిర్ణయం రష్యా ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ అని వ్యాఖ్య
- పుతిన్‌తో త్వరలో భేటీ... ఉక్రెయిన్ శాంతి ఒప్పందంపై చర్చిస్తానన్న ట్రంప్




న్యూఢిల్లీ, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)

రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు భారత్‌పై 50 శాతం భారీ సుంకాలు విధించామని, ఈ నిర్ణయం మాస్కో ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ తగిలేలా చేసిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైట్‌హౌస్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ, అమెరికా తీసుకున్న కఠిన నిర్ణయాల వల్ల రష్యా ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతిందని అన్నారు.




## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

### అభిశంసన తీర్మానం
### స్వీకరించిన స్పీకర్

న్యూఢిల్లీ, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)

ఇంట్లో నోట్ల కట్టలు లభించిన ఘటనలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఆయన అభిశంసన కోసం లోక్‌సభ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా స్వీకరించారు. ఈ ఉదంతంపై విచారణ కోసం ..మిగతా 2లో




## తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

### ఉరుములు,మెరుపులతో వానలు పడతాయ్
### ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు
### ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్న వాతావరణ శాఖ
### భారీగా నీటి చేరికతో సాగర్ 16 క్రస్ట్ గేట్లుఎత్తి నీటి విడుదల
### నీట మునిగిన వరంగల్ జంటనగరాలు

హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)

తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు ..మిగతా 2లో

## మూడు రాష్ట్రాల్లో సెమీ కండక్టర్ ప్రాజెక్టుల ఏర్పాటు



### ఏపీ, ఒడిషా, పంజాబ్‌లో ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం
### రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)

ఎపిలో సెమీ కండక్టర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చింది. దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు- చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు- చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లక్నో మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ.5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ ..మిగతా 2లో




## సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)

సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక ..మిగతా 2లో

# రాష్ట్రానికి భారీ వర్ష సూచనతో అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి...

ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు



ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.


## తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి...

జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తూ.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు- ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది. సంగెం మండలం ఎల్గూరురంగంపేట పెద్దచెరువు, పర్వతగిరి మండలం ఏనుగల్లు ఊరచెరువు మత్తడి పోస్తోంది. ఎల్గూరు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం- ఎల్గూరు రంగంపేట గ్రామాల మధ్య రైల్వే అండర్ పాసు పూర్తిగా నీటితో నిండిపోయింది. దీంతో ఆ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి రెండు వైపులా రహదారి దిగ్బంధం కావటంతో ఎల్గూరు రంగంపేట గ్రామం జల దిగ్బంధమైంది. వరదల కారణంగా వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయం నీట మునిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆముదాల పల్లెలో గండివాగు పంట పొలాల మీదుగా ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గొల్లబుద్ధారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణం పూర్తిగా జలమయమై, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గద్దగుంట వాగు పొంగి, భూపాలపల్లి నుంచి రాంపూర్,గొల్లబుద్ధారం మీదుగా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని పలు ప్రాంతాలు తడిసి ముద్దావుతున్నాయి. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, మహబూబ్‌నగర్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్ట్రంలో బుధవారం అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, హనుమకొండ, జనగామ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, సిద్ధిపేట, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అందుకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## మూడు రాష్ట్రాల్లో సెమీ కండక్టర్ ప్రాజక్టుల ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి...



ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా పనిచేయనున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ ఎకోసిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పనిచేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడనున్నాయి టెలికాం, ఆటోమోటివ్; డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఆమోదించిన ఈ నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంలో, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం పేర్కొంది. ఏపీకి సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ ఏపీకి వస్తోందన్నారు. రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు చెబుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ దక్షిణ కొరియాకు చెందిన కంపెనీతో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థ్యంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు. సెమీకండక్టర్లను మొబైల్ ఫోన్లు, సెట్ టాప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌లో ఉపయోగిస్తారని.. తద్వారా ఆత్మనిర్భర భారత్‌కు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని లోకేశ్ పేర్కొన్నారు.

## ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేం

మొదటి పేజీ తరువాయి...



దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు- ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ పక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్‌గానే పరిగణనలోకి తీసుకుంటున్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన రుజువు కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది. బిహార్ ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఆధార్‌ను కంక్లూజివ్ ప్రూఫ్‌గా ఆమోదించలేమని ఎన్నికల కమిషన్ చెప్పడం సరైనదేనని జస్టిస్ సూర్య కాంత్ అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టే అధికారం ఈసీఐకి ఉందా అనే ప్రాథమిక అంశాన్ని నిర్ణయించాల్సి ఉంటుందని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. అలాంటి అధికారం లేనట్టయితే ఈ అంశం ఇక్కడితో ముగుస్తుందని, ఆ అధికారం ఈసీఐకి ఉన్నట్లయితే ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై ఎలాంటి అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబాల్ తన వాదన వినిపిస్తూ, 1950 తర్వాత పుట్టిన ప్రతివ్యక్తి భారతదేశ పౌరుడేనని, అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎక్సర్‌సైజ్‌లో విధానపరమైన తీవ్ర తప్పిదాలున్నాయని అన్నారు. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్టు- పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు. పోల్ ప్యానల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్‌లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్స్‌లో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు-, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు- ప్రకటించడం వంటి తప్పదాలని సరిదిద్ద వచ్చన్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

మొదటి పేజీ తరువాయి...

ముగ్గురు సభ్యులతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్యానెల్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ఎమ్ఎమ్ శ్రీవాత్సవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు సభ్యులుగా ఉన్నారు. అభిశంసన తీర్మానంపై ప్రతిపక్ష, పాలక పక్షానికి చెందిన 146 మంది సంతకం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అభిశంసన ప్రక్రియ ప్రారంభం కావాల్సిందేనని అన్నారు. అవినీతికి పార్లమెంటు పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని అన్నారు. ఇక స్పీకర్ ఏర్పాటు- చేసిన కమిటీ ఈ ఉదంతానికి సంబంధించిన సాక్షులు ప్రశ్నించి, ఆధారాలను పరిశీలిస్తుంది. విచారణ అనంతరం, తుది నివేదికను స్పీకర్‌కు సమర్పిస్తుంది. అనంతరం నివేదికను సభ ముందు ఉంచుతారు. ఈ ఉదంతంలో న్యాయమూర్తి దోషిగా తేలిన పక్షంలో ఆయన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. రాజ్యసభలో కూడా ఇదే పక్రియను అమలు చేస్తారు. ఉభయ సభలు ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలను ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీ-ని వేశారు. ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. ఆ నివేదికను జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. అక్కడ ఆయనకు చుక్కెదురైంది.




దివ్య జ్యోతి మహిళ మండల సమాఖ్య సమావేశం లో పాల్గొన్న బనుక శివరాజ్ యాదవ్

## కోటి మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**

జనగామ ఆగష్టు 12 ( నమస్తే ఉదయం): జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ మహిళ జిల్లా సమాఖ్య సముదాయంలో మంగళవారం దివ్య జ్యోతి జనగామ మండల సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ... జనగామ మండలంలో ప్రతి గ్రామంలో, ప్రతి మహిళా,మహిళా సంఘం లో చేరి ఈ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో కోటీశ్వరులు కావాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళా లకు వడ్డీ లేని రుణాలు, బస్సులు,పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు ,సోలార్ ప్లాంట్ లు ఇలా ప్రభుత్వం మహిళలకు సబ్సిడీ ఇచ్చి మహిళలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ నూరుద్దిన్ , ఏపీఎం శంకరయ్య,సీసీ శ్రీనివాస్,విఓ లు,మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న 3వ సంవత్సరం విద్యార్థి ఆత్మహత్య



బుద్వేల్, ఆగస్టు 12(నమస్తే ఉదయం): బ్యాక్ లాగ్‌లున్నాయని మనస్థాపానికి గురై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాయలంలో బీఎస్సీ అగ్రికల్చరల్ మూడవ సం వత్సరం చదువుతున్న రిత్విక్ రాజ్ అనే విద్యార్థి ప్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. నాగోల్ కు చెందిన రిత్విక్ రాజ్ బీఎస్సీ అగ్రికల్చరల్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. ఇతను 2021 బ్యాచ్ విద్యార్థి. రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీ హాస్టల్ లో ఉంటున్నాడు. పరీక్షలలో తప్పాడని మనస్తాపానికి గురైనాడు. మంగళవారం రాత్రి 9గంటలకు విద్యార్థులందరు హాస్టల్ లో బోజనానికి వెళ్లగా రిత్విక్ రాజ్ గదిలోనే ఉన్నాడు. విద్యార్థులు బోజనం చేసి వచ్చి రాత్రి 10 గంటలకు హాస్టల్ గదికి రాగా ప్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తోటి విద్యార్థులు అతన్ని అత్తాపూర్ సమీపం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు దృవీకరించారు. రిత్విక్ రాజ్ ఆత్మహత్యకు బ్యాక్ లాగ్ లు ఉండటమే కారణమని తెలుస్తుంది.



## ఘనంగా ఎర్ర సత్యం ముదిరాజ్ జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే 30వ వర్ధంతి వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(నమస్తే ఉదయం) జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్,రాజీవ్ సర్కిల్ నందు పేద ప్రజల ఆరాధ్య దైవం,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ప్రజా నాయకుడు,పాలమూరు పులిబిడ్డ,జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం ముదిరాజ్ 30వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి) , రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి) తో పాటు రియల్ ఎస్టేట్ సంఘం సభ్యులు వంట భాస్కర్, ఎస్ వి ఆర్ రాజు యాదవ్, టి శ్రీను మాజీ కౌన్సిలర్, చేపల చిన్న, నెంబర్ నరసింహ, ఎర్రమట్టి వీధి రాజు లు పుష్పాంజలి ఘటించారు.

## సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత

మొదటి పేజీ తరువాయి...

మొదటి పేజీ తరువాయి...

నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓ కేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్.

విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో
# జాతీయ గ్రంధ పాలకుల దినోత్సవం





జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవంలో పాల్గొన్న వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు

బుద్వేల్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం): డిజిటల్ మాద్యమాలు ఎన్ని అందుబాటులోకి వచ్చిన గ్రంధాలయాల యొక్క ప్రాధాన్యత తగ్గలేదని వ్యవసాయ విశ్వవిద్యాయలం డీన్ అగ్రికల్చర్ డాక్టర్ కె. ఝాన్సీరాణి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో మంగళవారం ఎస్ ఆర్ రంగనాథన్ 133వ జయంతిని పురస్కరించుకుని జాతీయ గ్రంధ పాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రంధాలయ సేవలను విద్యార్థులంతా విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. రాజేంద్రనగర్ లోని నాలేడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, నాలేడ్జ్ మేనేజ్మెంట్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు. వృచసాయ వర్శిటీ లైబ్రేరియన్ డాక్టర్ వివేక్ వర్ధన్ గ్రంధ పాలకుల దినోత్సవ ప్రాధాన్యత గురించి వివరించారు. నాలేడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ ద్వారా విద్యార్థులకు అందుతున్న వివిధ సేవలను ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ ఎం.జలరాం, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కెబి ఈశ్వరి, డాక్టర్ శశికళ, అసిస్టెంట్ ప్రొఫెసర్ లైబ్రేరీ సైన్స్ డాక్టర్ ఎన్ పి రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ శాఖా గ్రంధాలయంలో....

జాతీయ గ్రంధాలయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. పుస్తకాలను చదివే అలవాటు ను అలవరచుకోవాలని వక్తలు సూచిం చారు. రాజేంద్రనగర్ శాఖా గ్రంధాలయంలో అన్ని రకాల దినపత్రికలతో పాటు పోటీ పరీక్షల కోసం ఉపయోగపడే అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎం ఎ నయీమ్, వీపీ లలిత్, సి.ఉమా మహేశ్వరీ, పత్యార నర్సింహ్మా, గొడుగు సంజీవ, ఎన్రాధాక్రిష్ణ, ఎం.శ్రీకాంత్, రవి, పచ్చ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు..



ఈ వీ ఎం గోడౌన్ ను పరిశీలించడానికి వచ్చిన రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

## ఈవీఎం గోడౌన్‌ల వద్ద పటిష్ఠ చర్యలు ఏర్పాటు చేయాలి

బుద్వేల్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం):రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం అవరణలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను మంగళవారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి పరిశీలిం చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చంద్రారెడ్డి ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేశారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి సంతకాలు చేశారు. గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి నెత ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేస్తామన్నారు. ఈవీఎం ల భద్రత విషయంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ తో పాటు రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, తహసీల్దార్ బొమ్మ రాములు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



మార్కండేయ నగర్ లో విద్యుత్ బస్తీ బాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, డి ఈ రత్నాకర్ రావు లు

## క్షేత్రస్థాయిలో తెలుసుకున్న విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

### విద్యుత్ రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ ఇ శ్రీరామ్ మోహన్

### మార్కండేయ నగర్‌లో విద్యుత్ బస్తీ బాట

రాజేంద్రనగర్, ఆగస్టు 12(నమస్తే ఉదయం) క్షేత్రస్థాయిలో విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు బస్తీబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యుత్ రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్ తెలిపారు.

విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఎస్సి శ్రీరామ్ మోహన్ కోరారు. మంగళవారం విద్యుత్ బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్, బాబుల్ రెడ్డి నగర్ లో ఎస్సీ శ్రీరామ్ మోహన్, డిఈ రత్నాకర్ రావు ఇతర విద్యుత్ అధికారులతో కలిసి బస్తీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ శ్రీరామ్ మోహన్ రోడ్లపై వంగిపోయిన స్తంభాలను అధికారులను ఆదేశించారు. వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని సూచించారు. ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచె వేయాలని అధికారులకు సూచించారు. తమ దృష్టికి వచ్చిన విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అనంతరం వర్షాకాలంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డి ఈ లైన్స్ చంద్రశేఖర్, గగన్ పహాడ్ ఏడిఈ ఈశ్వర్ ప్రసాద్, ఏఈ సుధాకర్ బాబు, లైన్ మెన్ మణిరాం, మొయినుద్దీన్, ఆయాజ్, నిమ్మతుల్లా, శ్రీకాంత్, మైలార్ దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, మార్కండేయ నగర్ కాలనీ అధ్యక్షుడు విడెం రమేష్, కోట పవన్, యాదగిరి భాస్కర్, విజయ్ యాదవ్, రాములు, రమేష్, సురేష్ లు పాల్గొన్నారు.



హనుమాన్ నగర్ పత్తి కుంట వద్ద ఆక్రమణల తొలగింపు

## పత్తికుంట వద్ద అక్రమ షెడ్ల కూల్చివేత

బుద్వేల్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం) : హనుమాన్ నగర్ పత్తికుంట వద్ద వెలసిన ఆక్రమణలను మంగళవారం రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ విభాగం ఏసీపీ శ్రీధర్ ఆధ్వర్యంలో తొలగించారు. గత సంవత్సరం వినాయక చవితి, నవరాత్రులు, నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా పత్తి కుంట వద్ద చదును చేసి అధికారులు విడిది చేయడానికి ఏర్పాటు చేసిన స్థలాన్ని కబ్జా చేసి ఆరు షెడ్లు నిర్మించారని టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు వస్తుండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్డు ప్రక్కన వెలసిన ఆక్రమణలను తొలగించడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్థలాలలో అక్రమణలు చేపడితే ఎప్పటికైన తొలగించడం జరుగుతుందన్నారు.



## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం): శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెం ట్ ఇంజనీర్ నవీన్ ఓ ప్రకటనలో తెలిపారు. సులేమాన్నగర్, విద్యుత్ ఫీడర్ పరిధిలో గల డైమ ండ్ సిటీ, నాలా, సులేమాన్నగర్, బాబానగర్, చెస్మా ప్రాంతాలలో మద్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలన్నారు.



జలమండలి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మీకి వినతి పత్రం అందచేస్తున్న లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డు కాలనీ నాయకులు

## మా కాలనీలో భూగర్బ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయండి

బుద్వేల్, ఆగస్టు 12 (నమస్తే ఉదయం):లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో పూర్తి స్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతు మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్ జలమండలి జనరల్ మేనేజర్ సాయిలక్ష్మీకి కాలనీ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. జలమండలి జనరల్ మేనేజర్ ను కలసిన వారిలో అసోసియేషన్ అద్యక్షుడు అడికె రాజు, సభ్యులు హనుమాన్లు, ప్రకాశ్ రావు, రవీందర్ తదితరులు ఉన్నారు.



పాఠశాలకు గ్రిల్స్ ఏర్పాటు చేసిన వీ పీ లలిత్ తో...ప్రధానోపాధ్యాయురాలు, విద్యార్థులు

## పాఠశాల తలుపులు, కిటికీలకు గ్రిల్స్ ఏర్పాటు

బుద్వేల్, ఆగస్టు 12(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తలుపులు, కిటికీలకు కాంగ్రెస్ నాయకుడు వీపీ లలిత్ తన స్వంత ఖర్చులతో గ్రిల్స్ వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం. సుగుణ వీపీ లలిత్ ను శాలువ తో సన్మానించారు. పాఠశాలలో మౌళిక సదు పాయాలను కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల గదులలో విలువైన సామాగ్రి ఉండటం, వాటికి భద్రత లేకుండ ఉండటంతో ఉపాధ్యాయుల కోరిక మేరకు వీపీ లలిత్ వాటికి గ్రిల్స్ తయారు చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి.ఉమా మహేశ్వరీ, ఎం. ఎ నయీమ్, ఎన్.రాధాక్రిష్ణ, ఎం. శ్రీకాంత్, చెరుకుల రవి, శంకర్, నిఖిల్, మనోహర్, గడ్డం శివ లింగం. సందీప్, గొడుగు సంజీవ, పత్యార నర్సింహ్మలు పాల్గొన్నారు.

## నేను ఆడిన మైదానం- ఇప్పుడు నా చేతుల మీదుగా అభివృద్ధి: మంత్రి శ్రీహరి

### మక్తల్ మినీ స్టేడియంలో క్రీడా అభివృద్ధి పనులకు మంత్రి శ్రీహరి శ్రీకారం





మక్తల్,ఆగస్టు,12,(నమస్తే ఉదయం):నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో వివిధ క్రీడా అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి డా. వాకిటి శ్రీహరి మంగళవారం శ్రీకారంచుట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ... క్రీడా ప్రాంగణంలో ట్రాక్,కోకో,వాలీబాల్,టెన్నిస్ మైదానాలు సహా పలు క్రీడా వసతులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అనంతరం పలు క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,ఎండీ సోనీ బాలదేవి, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, పోలీస్,వైద్య, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల

# అధికారులు అలర్ట్‌గా ఉండాలి

### ఎలాంటి నష్టం జరగొద్దు

### టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయండి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



భారీ వర్ష సూచన సందర్భంగా జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

జనగామ, ఆగష్టు 12 (నమస్తే ఉదయం): వచ్చే 3రోజులు వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం తెలిపారు. వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్,డీసీపీ రాజమహేంద్రనాయక్ తో కలిసి కలెక్టర్ గూగుల్ మీటింగ్ ద్వారా గ్రామ స్థాయి నుండి అన్ని శాఖల అధికారులతో రివ్యూ చేసి పలు ఆదేశాలు జారీ చేసారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తు చా తప్పకుండ పాటించాలని కలెక్టర్ అన్నారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు వారి పరిధిలో గల విధులను బాధ్యత లను సజావుగా నిర్వర్తించాలన్నారు ఎలాంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవన్నారు. కాజ్ వే ల మీద ఎవ్వరు ప్రయాణం చేయకుండా చూడాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలనీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. కరెంట్ స్తంభాలు వద్ద జాగ్రత్త లు తీసుకోవాలని, ప్రధాన రహదారి వద్ద నీరు ఎక్కడ అయిన ఆగిపోతే వెంటనే స్పందించాలన్నారు.శితిలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు అన్ని సంక్షేమ హాస్టల్ లో విద్యార్థుల పట్ల జాగ్రత్త గా ఉండాలని, బయటకు రాకుండా చూడాలన్నారు.పొంగి పోర్లే వాగుల వద్ద ఎవరు వెళ్లకుండా చూడాలని....వర్షాల వల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధుల ప్రబల కుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతీ శాఖ అధికారులు తమ పరిధిలో గల సిబ్బంది తో వెంటనే సమావేశం పెట్టుకొని తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు.గ్రామాలలో టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో కూడా కంట్రోల్ రూమ్ ని ఏర్పాటు చేసి. ప్రజలకు కంట్రోల్ నెంబర్ ని తెలియపరచలన్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9052308621 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు.జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలను తక్షణమే తెలియజేయలని..అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.


రఘునాథపల్లి ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం లో తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు

## పర్టిలైజర్ విక్రయాలు క్రమబద్ధంగా జరగాలి

### రైతులు ఆధార్ కార్డ్‌తో పాటు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ కాపీ కూడా ఇవ్వాలి

### వ్యవసాయ శాఖ అధికారులు పర్టిలైజర్ విక్రయాలపై దృష్టి పెట్టాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, ఆగష్టు 12 ( నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ రఘునాధపల్లి మండల కేంద్రం లోని ఎరువుల విక్రయాలను స్వయంగా పరిశీలించేందుకు మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అంబికా సోని తో కలిసి ఆగ్రోస్, శ్రీలక్ష్మి షాపులను తనిఖీ చేశారు.ముందుగా ఆయా షాప్ ల ముందు ఏర్పాటు చేసిన బోర్డ్ లను పరిశీలిస్తూ దానిపై ఉన్న వివరాలను సదరు రిజిస్టర్ లో నమోదైన విక్రయాల వివరాలను సరిపోల్చి చూసారు. ఈ సందర్భంగా వ్యాపారులకు సూచిస్తూ ఎరువుల విక్రయాలలో రైతుల పేరు, సెల్ నెంబరు, గ్రామము, మండలం,సాగు భూమి వివరాలు నమోదు చేయాలన్నారు. అలాగే ఇప్పటి వరకు జరిపిన విక్రయాలను పరిశీలిస్తూ, ఉన్న స్టాక్ వివరాలను రిజిస్టర్ లో చూపించాలన్నారు. రైతులకు యూరియా విక్రయించే ముందు సాగు చేస్తున్న భూమి వివరాలను తప్పనిసరిగా అడిగి తెలుసుకుంటూ, అందుకు అనుగుణంగా యూరియా విక్రయాలు జరగాలన్నారు. ఇష్టారీతిన విక్రయాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులకు సూచిస్తూ యూరియా సమృద్ధిగా ఉందని రైతులకు తెలియ జెప్పాలన్నారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ ఏ.ఓ.శ్రీనివాస్ రెడ్డి ఏ.ఈ.ఓ. అధికారులు, పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహార వస్తువులనే స్వీకరించాలి

### తాజా కాయగూరలనే వంటకు వినియోగించాలి.

### మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలి.

### అధికారులను ఆదేశించిన బీసీ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం చంద్రశేఖర్


మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్ (బాలికల ) వంటను పరిశీలన చేస్తున్నా బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ ఎం. చెంద్రశేఖర్

జనగామ,ఆగష్టు 12( నమస్తే ఉదయం): మంగళవారం హైదరాబాదు నుండి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం చంద్రశేఖర్ జనగామ జిల్లాలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి పర్యటించారు. జనగామ జిల్లాలోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్ తో పాటు బీసీ బాలికల వసతి గృహం, బీసీ బాలుర కళాశాల వసతి గృహం, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాల లను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల భోజనం కొరకు వినియోగిస్తున్న ఆహార సామాగ్రి నాణ్యతను స్వయంగా పరిశీలించారు. నాణ్యమైన ఆహార వస్తువులనే స్వీకరించాలని,తాజా కాయగూరలనే వంటకు వినియోగించాలని. మెనూ ప్రకారంగా భోజనం వండి విద్యార్థులకు పెట్టాలని నిర్వాహకులకు తెలియజేశారు. వసతి గృహాల పరిసరాలను పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.అనంతరం తరగతి గదిని సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు చక్కగా చదువుకోవాలని క్రమశిక్షణతో మెలగాలని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ సిబ్బందిని ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, ప్రిన్సిపాల్,ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జలవిహార్, హెచ్ఎంటి పార్క్ సరిహద్దు గోడను వెంటనే పునర్ నిర్మించాలి

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



కూకట్‌పల్లి, ఆగస్టు 12 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి పార్కు, జల వాయు విహార్ కాలనీ సరిహద్దు గోడ ప్రస్తుతం కురుస్తున్న భారీవర్షాలకు మరొకసారి కూలిపోయిందన్న సమాచారం మేరకు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు, రెండు కాలనీ కమిటీ వారితో కలసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు కాలనీల సరిహద్దు గోడలు కూలిపోయినందువలన అధికారులు సత్వరమే పనులు మొదలుపెట్టి మీరు కాలనీల వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్ గా తీర్చిదిథుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యంటీ రాగింగ్ చట్ట అవగాహన కార్యక్రమం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(నమస్తే ఉదయం) ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, గద్వాల్‌లో యంటీ రాగింగ్ చట్ట అవగాహన కార్యక్రమంను మంగళవారం యంటీ రాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యాతిది గా ఎం. తేజశ్విని, సబ్-ఇన్‌స్పెక్టర్, షీ టీమ్ హాజరై విద్యార్థులకు యంటీ రాగింగ్ చట్టం, రాగింగ్‌కి సంబంధించిన శిక్షలు, నిరోధక చర్యలు , షీ టీమ్ పాత్ర గురించి వివరంగా వివరించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. మీనాక్షి అధ్యక్షత వహిస్తూ విద్యార్థులు కళాశాలలో పరస్పర గౌరవం, భద్రత, క్రమశిక్షణ పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. రాగింగ్ ఘటనలను భయపడకుండా వెంటనే నివేదించాలన్నారు. బి. జగన్ మోహన్, యంటీ రాగింగ్ కమిటీ కోఆర్డినేటర్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ, కళాశాలలో రాగింగ్ రహిత వాతావరణం కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు.విద్యార్థులు, అధ్యాపకులు చురుకుగా పాల్గొని, ప్రశ్నోత్తరాల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అందరూ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, రాగింగ్ రహిత విద్యాసంస్థ నిర్మాణానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.




## వసతి గృహ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేసి ఇతర సమస్యలను పరిష్కరించాలి: సీఐటీయు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా లోని ఎస్సీ వసతి గృహ కార్మికులకు 10 నెలలు, బి సి వసతి గృహ కార్మికులకు 6 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం వసతి గృహ కార్మికులు హైదరాబాదులోని ప్రజా భవన్ లో సీఐటీయు ఆధ్వర్యంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎస్సీ, బీసీ వసతి గృహ కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్ లో ఉండటం వల్ల, కార్మికులు వారి కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏజెన్సీలు కార్మికుల ఖాతాలలో పిఎఫ్ ను సక్రమంగా జమ చేయడం లేదని అన్నారు.వసతి గృహాలలో పని చేస్తున్న కార్మికులందరిని వెంటనే పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ చేసేంతవరకు కనీస వేతనం 26,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వసతి గృహ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కార్మికులను నియమించకాపోవడం వల్ల అదనపు పనిభారాలతో కార్మికులు ఆనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి వసతి గృహ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేసి పిఎఫ్ సక్రమంగా అమలు చేయకపోతే కార్మికులను కలుపుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం కమిషనర్ కార్యాలయంలో ఏడి సుబ్బలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ కార్మికుల సంఘం (సీఐటీయు అనుబంధం)జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంజిత్, ఆనందరాజు, కమిటీ సభ్యులు జయకర్, దావీదు, అనిల్ పాల్గొన్నారు.

## ఎర్ర సత్యం సేవలు చిరస్మరణీయాలు

### మంత్రి వాకిటి శ్రీహరి

### మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



మక్తల్,ఆగస్టు,12 (నమస్తే ఉదయం) జడ్చర్ల మాజీ శాసనసభ్యులు స్వర్గీయ ఎర్ర సత్యం వర్ధంతి జిల్లా కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు, అభిమానులు నిర్వహించి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎర్ర సత్యం విగ్రహానికి రాష్ట్ర మంత్రి డా. వాకిటి శ్రీహరి,స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## రైస్‌మిల్లుల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీ

గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12(నమస్తే ఉదయం)కేటిదొడ్డి మండలంలో ఓ రైస్ మిల్లులపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో పాటు స్పెషల్ టాస్ ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో తనిఖీలు చేసినట్లు సమాచారం. గుట్టుచప్పుడు కాకుండా మంగళవారం ఉదయం గంటల నుంచి సాయంత్రం వరకు తనిఖీలు చేపట్టడం జిల్లాలో చర్చనీయాశంగా మారింది. 2024-2025 సీజన్ కు సంబంధించి ఆ రైస్ మిల్లుకు కేటాయించిన వరిధాన్యం పక్కదారి పట్టినట్లు ఆరోపణలు వెల్లువడిన నేపథ్యంలో విజిలెన్స్ అధికారుల దాడులు నిర్వహించినట్లు సమాచారం. గత జూన్ నెలలో ఆ రైస్ మిల్లునుంచి వరిధాన్యం లోడ్ వెళ్తున్న లారీని స్థానికులు అడ్డుకోవడం విషయం తెలిసిందే. రైస్‌మిల్లులో ఉన్న వరి బస్తాలను, మిల్లులోని రికార్డులను సంవత్సరాల వారీగా పరిశీలించారు. ఎఫ్‌సీఐకి తరలించే బియ్యం బస్తాలను లెక్కించారు. మిల్లులో ఉన్న ధాన్యం, బియ్యం నిల్వలను సరి పోల్చుతూ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెద్ద మొత్తంలో వరి ధాన్యం తేడాగా ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ఈ దాడుల్లో స్టేట్ విజిలెన్స్ అధికారులతో పాటు ఎవరెవరూ పాల్గొన్నారో తెలియాల్సి ఉంది. రైస్ మిల్లులో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారుల పాత్రపై కూడా విచారణ చేపట్టినట్లు తెలిసింది. రైస్‌మిల్లు తనిఖీపై జిల్లా సివిల్ సప్లయ్ అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం

కూకట్‌పల్లి, ఆగస్టు 12 (నమస్తే ఉదయం)తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మహిళా గ్రూపులను ఏకం చేసి వాటిని బలోపేతం చేసి ప్రత్యేక పథకాలను కేటాయించడం ద్వారా మహిళల్లో ఆర్థిక సాధికారత తీసుకురావాలని సీఎం దృఢసంకల్పం అన్నారు. మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మీరాజనోళ్ళ ఆధ్వర్యంలో మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ%శీ% కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీహేమదుర్గ భవన్లో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ త్వరలో ఏర్పాటు చేయబోయే బూత్ కమిటీల ఏర్పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపైన ఈ సమావేశంలో చర్చించారు. ఈ పథకాలన్నీ ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనేది మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు గమనించాలని వాటిని పేద ప్రజలకు అందేలా కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి మహిళా




కార్యకర్తలు గట్టిగా కృషి చేయాలని అయన సూచించారు. పార్టీ కోసం పని చేస్తూ పోతే పదవులు వాట%శీ%తట అవే వస్తాయని తద్వారా పార్టీలో తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందన్నారు. సోషల్ మీడియాలోనూ మహిళా కార్యకర్తలు యాక్టివ్ గా ఉండాలని సూచించారు.

సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, రాష్ట్ర మహిళా ప్రధానకార్యదర్శి రజిత, రాష్ట్ర కార్యదర్శి రీనా, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, ఇతర మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు

# ఎరవెల్లి జగన్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన రామ్ దేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు, తెలంగాణ జర్నలిస్ట్ లు, విద్యార్థి సంఘాల నాయకులు

కూకట్‌పల్లి, ఆగస్టు 12 (నమస్తే ఉదయం) డిప్లొమా స్టూడెంట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, జేఎన్టీయూహెచ్ స్టూడెంట్ జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్ జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర రాజదానిలోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో, విద్యార్థులు, నాయకులు, తెలంగాణ జర్నలిస్టులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు హాజరై జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దినపత్రిక ఎండి కే శ్రావణ్ కుమార్ విద్యార్థి నాయకుడు జగన్ ను గజమాలతో వేసి సత్కరించారు. ఈ సందర్భంగా పీపుల్స్ న్యూస్ ఎడిటర్ కే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థి నాయకుడిగా వారి



సమస్యలను పరిష్కరించడంలో చూపుతున్న చొరవ విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి నియోజకవర్గల ప్రెస్ క్లబ్ నాయకులు పత్రిక ఎండీ చైర్మన్ శ్రవణ్ కుమార్, శేషరెడ్డి , పంతం వెంకటేశ్వర్లు, దేవేందర్ రాజు, దేవేందర్, జగదీష్, కరణ్ సింగ్, ప్రశాంత్, జేఎన్టీయూహెచ్ విద్యార్థి సంఘాల నాయకులు జవ్వాజి దిలీప్, అశోక్ గౌడ్, తేజ, భానుప్రకాష్, రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవయిత్రి అనిశెట్టి రజిత మృతి సాహితి ప్రపంచానికి తీరని లోటు

### తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిది

### స్త్రీ విముక్తి, స్త్రీకి సామాజిక సమానత్వం కోసం రచనలు చేసిన రచయిత్రి

### ప్రజాకవి కాళోజీ ధిక్కార స్వర వారసత్వాన్ని అందిపుచ్చుకుంది

జనగామ ఆగస్ట్ 12 (నమస్తే ఉదయం): ప్రముఖ కవయిత్రి, విమర్శకురాలు, ఉద్యమకారిణి అనిశెట్టి రజిత మృతి సాహితి ప్రపంచానికి తీరని లోటని జనగామ జిల్లా కవులు, కళాకారులు, కళా, సాహితి సంస్థలు పేర్కొన్నాయి.మంగళవారం రజిత మృతి సంతాపం ప్రకటించారు.ఈ సంతాపం సందేశంలో అనిశెట్టి రజిత తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి స్త్రీ విముక్తి, స్త్రీకి సామాజిక సమానత్వం కోసం రచనలు చేసిన రచయిత్రి అని అన్నారు. 2017 లో తెలంగాణ ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర విశిష్ట మహిళా పురస్కారం అందుకున్నారని, చదువుతున్న సమయంలో ప్రజాకవి కాళోజీ ధిక్కార స్వర వారసత్వాన్ని అందిపుచ్చుకుని తెలంగాణ తొలిదశ ఉద్యమంలో పాల్గొన్నారని, ఈమె హన్మకొండలో మహిళా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి తెలంగాణ ఏర్పాటుపై




అనిశెట్టి రజిత కు జోహార్లు అర్పిస్తున్న జనగామ కవి కోడం కుమారస్వామి

తనకున్న మక్కువను చాటిందన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ ప్రోత్సాహంతో మలిదశ ఉద్యమంలో పాల్గొని అనేక బహిరంగ సభల్లో తన ఉపన్యాసాలతో ప్రజలను ఉద్యమం వైపు ఆకర్షితులు అయ్యేలా చేశారని గుర్తు చేశారు.

1973లో 'చైతన్యం పడగెత్తింది' అనే తొలిరచనతో ఈమె తన సాహిత్య జీవితాన్ని ఆరంభించారని, గులాబీలు జ్వలిస్తున్నాయి (కవిత్వం 1994)

నేనొక నల్లమబ్బునవుతా (కవిత్వం 1997)
చెమటచెట్టు (కవిత్వం 1999)
ఓ లచ్చవ్వ (దీర్ఘకవిత 2005)
ఉసురు (కవిత్వం 2002)
గోరంతదీపాలు (నానీలు 2005)
దస్తఖత్ (హైకూలు2005)
అనగనగా కాలం (కవిత్వం 2005)
మట్టిబంధం (కథా సంపుటి 2006)
నన్వే ఓ నన్వే

మార్కెట్ స్మార్ట్ శ్రీమతి లాంటి ఎన్నో రచనలు చేశారని అన్నారు. అనిశెట్టి రజిత అలుపెరగని పోరాటం చేశారని,కవులకు, రచయితల స్ఫూర్తి దాతగా నిలిచారని అన్నారు.ఈ సందర్భంగా సంతాపం ప్రకటించినవారిలో జనగామ జిల్లా కవులు కళాకారులు కోడం కుమారస్వామి, డాక్టర్ రాపోలు సత్యనారాయణ, సాంబరాజు యాదగిరి, పానుగంటి రామమూర్తి, జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సొమనర్సింహచారి, లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, గడ్డం మనోజ్ కుమార్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్, చిలుమోజు సాయికిరణ్, నక్క సురేష్, జోగు అంజయ్య, నిమ్మ జైపాల్ రెడ్డి, అంకాల సోమయ్య, మాన్యపు భుజేందర్ తదితరులు ఉన్నారు.

# ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ అరెస్టను నిరసిస్తూ ర్యాలీ

శంషాబాద్, ఆగస్టు 12(నమస్తే ఉదయం) ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు కు నిరసనగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో శంషాబాద్ లో క ప్రదాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దహనం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ జలపల్లి నరేందర్, ప్రధాన కార్యదర్శి సదాలక్ష్మీ , శంషాబాద్ కాంటెస్ట్ జడ్పీటిసి గడ్డం విజయ శేఖర్ యాదవ్, డిసిసి అధికార ప్రతినిధి సులోచన , మహిళా అధ్యక్షురాలు రమాదేవి, శంషాబాద్ లోని అంబేద్కర్ విగ్రహనికి నివాళులర్పించి అనంతరం కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోదీ దిష్టిబొమ్మతో హైదరాబాద్ బెంగుళూరు జాతీయ రహదారి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారిపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ... తప్పు చేయకుంటే మోడీ ఎందుకు భయపడుతున్నాడని ఆరోపించారు. అన్ని ఆధారాలతో రాహుల్ గాంధీ మహాకూటమి సభ్యులు ఎన్నికల కమిషన్ నీ కలవడానికి వెళితే అక్రమంగా అరెస్టు చేశారనీ, భారత రాజ్యాంగం ప్రకారం ఒకే వ్యక్తికి ఒక ఓటు ఉండాలనే నినాదంతో రాహుల్ గాంధీ మహాకూటమి సభ్యులు ముందుకు కొనసాగుతున్నడని అమెరికా లాంటి దేశాల్లో




ప్లకార్డ్ లతో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కూడా బ్యాలెట్ పేపర్ వాడుతున్నారని గుర్తు చేశారు.

చంద్రబాబు నాయుడు ,నితీష్ కుమార్ లేకపోతే బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయిదే కాదని, రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగం లో ఒక వ్యక్తి నాలుగు చోట్ల ఓటు వేసే అవకాశం లేదని ఓటు అనేది ఒకే ప్రాంతంలో ఒకే వ్యక్తి వేయాలీ నియమాలను తుంగలో తొక్కి ఒక వ్యక్తి నాలుగు చోట్ల ఓటు వేస్తే నే కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిందనీ ఆయన ఆరోపించారు.రాహుల్ గాంధీనీ అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే ఆయనకు కేంద్రం క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ యాదవ్ , బొబ్బిలి శేఖర్, శంషుద్దీన్ ,కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్ ,తాజ్, బాబా, గణేష్, నాయక్, బంగారం కుమార్, అంజయ్య యాదవ్ ,ప్రవీణ్ మీట్టు, బతుకునరసింహ, శ్రీధర్ యాదవ్, రవి నాయక్ అక్రమ్ , జయమ్మ ,లింగం గౌడ్, రఘు ,శ్రీనివాస్ యాదవ్, గన్నీ ,చందు యాదవ్, నీరటి నరసింహ, జగన్నాథం, కృష్ణ ముదిరాజ్, పాషా , వర్ధన్ ,జగదీష్ మనీ ,అభిషేక్ ,రాకేష్ పాపారావు ,తరుణ్ ,ఇమ్రాన్ నరసింహ ,శివ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.







## నేరాల నియంత్రణలో

# సీసీ కెమెరాల పాత్ర కీలకం

### షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 (నమస్తే ఉదయం) : నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఏసీపీ లక్ష్మీ నారాయణ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని కాశిరెడ్డి గూడ గ్రామంలో గ్రామ ప్రజలు, యువకుల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ హాజరై సీఐ విజయ్ కుమార్ , ఎస్ఐ రాజేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్థులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. స్వీయా రక్షణ కోసం మండలంలో మిగిలిన గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చు న్నారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. అనంతరం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించిన దాత కిరణ్ కుమార్ ను స్థానిక పోలీస్ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కాలేజీలో

# గ్యాంగ్ వార్ కలకలం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 (నమస్తే ఉదయం): ఎల్బీనగర్‌లో గ్యాంగ్ వార్ రాజుకుంది. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు విద్యార్థులు. శుక్రవారం రోజు ఈ ఘటన జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొట్టుకున్న విద్యార్థులంతా అవినాష్ కాలేజీ వారుగా తెలుస్తోంది. ఒక గ్యాంగ్‌పై మరో గ్యాంగ్ దాడి చేసుకున్న దృశ్యాలు సీసీ ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యాయి. గ్యాంగ్ వార్‌పై ఎల్బీనగర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మొత్తం 15 మందిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అసలు విద్యార్థుల మధ్య వాగ్వాదం జరగడానికి గల కారణాలపై పోలీసులు విచారిస్తున్నారు. ఈ విషయంపై కాలేజీ నిర్వాహకులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు ఘర్షణ పడుతుంటే కాలేజీ నిర్వాహకులు ఏం చేస్తున్నారని పోలీసులు ప్రశ్నించారు. అయితే ఘర్షణలో పలువురు విద్యార్థులకు గాయాలైనట్లు సమాచారం. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు పోలీసులు చెప్పారు. అయితే, కాలేజీ యాజమాన్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువు చెబుతారని తమ పిల్లలను కాలేజీకి పంపిస్తే కాలేజీ నిర్వాహకులు ఇలాగేనా ప్రవర్తించేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.



రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు జిల్లా కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి

# ప్రజా సమైక్యతకు ప్రతీకగా రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర

### డిసిసి అధ్యక్షులు జిల్లా కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి

### రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రను ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు జిల్లా కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి

మక్తల్, ఆగస్టు,12,(నమస్తే ఉదయం)నారాయణపేట జిల్లాలో కేంద్రం లో ప్రజా సమైక్యతకు ప్రతీకగా,కుల–మతాల మధ్య సామరస్యానికి చిహ్నంగా,రాజీవ్ గాంధీ సద్భావన స్ఫూర్తిని పునరుద్ధరించే రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర కర్ణాటక రాష్ట్రం రాయచూరు నుండి కృష్ణ మండలం ట్రై రోడ్ వయా మక్తల్ ద్వారా నారాయణపేట జిల్లా కేంద్రంలోకి ప్రవేశించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి యాత్రను ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీపరిధిలోని ,మాగనూర్,మక్తల్,ఉట్కూర్ మండల పార్టీ అధ్యక్షులకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ అన్న అనుబంధసంఘాల,విభాగాల అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి కృష్ణ బ్రిడ్జ్ (ట్రై రోడ్ )దగ్గర యాత్రలో పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం దేశ ఏకత్వం, సామరస్య భావన కోసం మనమంతా ఒక్కటై,స్వర్గీయ రాజీవ్ గాంధీ సద్భావనస్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ ఈ యాత్రను విజయవంతం చేయడం జరిగిందన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733